Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 70 | హైదరాబాద్ | 02 సోమవారం, డిసెంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## ఐసీసీ అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు..

### అతిపిన్న వయస్కుడిగా రికార్డు..



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్‌గా జై షా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఐసీసీ ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టులో ఆయన ఐసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడు ఆయనే. గతంలో ఆయన భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శిగా పని చేసిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్క్లే పని చేసిన విషయం తెలిసిందే. ఆయన నాలుగు సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా కొనసాగారు. జై షా రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఐసీసీ అధ్య క్షుడిగా నియామకమైన భారతీయుడు జై షా. ఇంతకు ముందు దివంగత జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, శశాంక్ మనోహర్, పారిశ్రామిక వేత్త ఎన్ శ్రీనివాసన్ ఐసీసీ అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం జై షా ముందు సవాళ్లు ఉన్నాయి. దాయాది దేశం పాక్ వేదికగా ఐసీసీ ఛాంపి యన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఐసీసీ చైర్మన్‌గా ఆయన వ్యవహరిస్తారు ? హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఆ దేశాన్ని ఒప్పిండం సవాల్‌గా మారనున్నది.కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా తనయుడు జై షా క్రికెట్ అడ్మినిస్ట్రేటర్‌గా తన కెరీర్‌ను 2009లో ప్రారంభించింది. అహ్మదాబాద్‌లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ క్రికెట్‌లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పని చేశారు. ఆ తర్వాత సెప్టెంబర్ 2013లో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ (%+జూ%) జాయింట్ సెక్రటరీ నియామకమయ్యారు. ఆ తర్వాత 2015లో బీసీసీఐ బోర్డ్ ఫైనాన్స్, మార్కెటింగ్ కమిటీ సభ్యుడిగా చేరారు. 2019 అక్టోబర్‌లో బీసీసీఐ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. అతిపిన్న వయసులో బీసీసీఐ సెక్రెటరీ బాధ్యతలు తీసుకున్నారు. బీసీసీఐ కార్యదర్శి పదవీకాలంలో సౌరవ్ గంగూలీతో పని చేశారు. ఆ తర్వాత రోజర్ బిన్నీతో కలిసి పని చేశారు. ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడిగా బిన్నీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2022లో ఐదేళ్లపాటు ఐపీఎల్ మీడియా హక్కులను రూ.48,390 కోట్లకు విక్రయించేలా జై షా కృషి చేశారు. ప్రతి మ్యాచ్ విలువ ఆధారంగా.. ఎన్ఎఫ్ఎల్ తర్వాత ఐపీఎల్ రెండో అత్యంత విలువైన క్రీడగా తీర్చిదిద్దారు. ఇక 2021లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా పని చేశారు.

## 6 అబద్ధాలు, 66 మోసాలు



- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల
- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది. "కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు. దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు. ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. విజయోత్సవాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు..

### రేవంత్‌పై హరీశ్‌రావు మండిపాటు



కాంగ్రెస్ ఏడాది పాలన అన్నిరంగాల్లో విఫలమైందని.. ఈ సర్కారు ఉత్త బేకారు ఉందని ప్రజలు అనుకుంటున్నారని హరీశ్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలు, అసత్య ప్రచారంపై ఆయన మండిపడ్డారు. ఎవరు మెచ్చుకునే పరిస్థితి లేదు గనుక, ముఖ్యమంత్రి తన భుజం తానే తట్టుకుంటున్నాడని.. మాది సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు. నీది సుపరిపాలన అని ప్రజలు చెప్పాలని.. నువ్వు కాదు రేవంత్ రెడ్డి అన్నారు. నీ అపరిపక్వత నీ అసమర్థత, నీ ప్రతికూల వైఖరితో రాష్ట్రంలో నేడు అన్నిరంగాల్లో ప్రతికూల వాతావరణం నెలకొన్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మంచి ఆర్థిక వృద్ధితో రాష్ట్రాన్ని అప్పగిస్తే.. నీ రాక తర్వాత ఆశించిన మేరకు ఆర్థిక వృద్ధి రేటు పెరగలేదన్నారు. వృద్ధిరేటు పెంచే సత్తా లేదు.. సంపద పెంచలేక, ప్రజలకు పంచలేక నోటికి వచ్చినట్లు వాగుతున్నావంటూ మండిపడ్డారు. నెపం ప్రతిపక్షం మీదకు నెట్టుతున్నావని.. ఆడరాక మద్దెల ఓడు అనే సామెతకు నీ మాటల్ని మించిన నిదర్శనం లేదంటూ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆదాయం పెంచే సత్తా లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేసే చిత్తశుద్ధి, ప్రజలకు వాస్తవం చెప్పే దమ్ము లేదని విమర్శించారు.కాంగ్రెస్ పాలన ఎట్లుందంటే.. ముందు దగా, వెనుక దగా, కుడి ఎడమల దగా దగా అన్న శ్రీశ్రీ కవితలా ఉందన్నారు. రూ.7లక్షలకోట్ల అప్పు అని ఏడాది కాలం నుంచి చెప్పిన అబద్ధం మళ్లీ మళ్లీ చెబుతున్నారంటూ ఫైర్ అయ్యారు. అబద్దాలు ప్రచారం చేస్తే గోబెల్స్ ప్రచారం అంటారని.. గోబెల్స్‌ని మించిన రేబెల్స్ ప్రచారం నీది అంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం దాచిందని అసత్య ప్రచారం చేస్తున్నావని.. ప్రభుత్వం అట్ల దాచే అవకాశమే ఉండదు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. అప్పులు బహిరంగ రహస్యమేనని.. గణాంకాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉంటాయన్నారు. ప్రతీ ఏటా అసెంబ్లీలో ప్రవేశపెట్టే కాగ్ నివేదికల్లో ఉంటాయన్నారు. ఆ నాడు సీఎల్పీ లీడర్‌గా ఉన్న భట్టి విక్రమార్కకు రాష్ట్ర అప్పులు ఎంతో, ఆదాయం ఎంతో తెలియదా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న మొత్తం అప్పు రూ.4,26,499 కోట్లు అని అసెంబ్లీ వేదికగా లెక్కలతో సహా నిరూపించానన్నారు. ఇప్పటికీ అదే సవాల్ చేస్తున్నానన్నారు. నా వాదనలో సత్యం ఉందని.. సత్యాన్ని ఎదుర్కునే శక్తి నీకు లేదని.. ఆర్థిక మంత్రికి లేదన్నారు.తోచిన అబద్ధమల్లా చెప్పి ప్రజల్ని తొవ్వ తప్పిద్దామనే తొండి బుద్ధి మీది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఛానల్ వేదికగా కూర్చుందామని.. ఏ ఆర్థిక నిపుణులతో కూర్చుందామో చెప్పు.. తప్పించుకోవద్దన్నారు. నీపేరే ఎగవేతల రేవంత్ రెడ్డి అని.. రైతుబంధును ఎవరు ఎగ్గొట్టారో ప్రజలకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజల విజ్ఞత మీద నీకు చాలా తక్కువ అభిప్రాయం ఉందన్నారు. మోసం చేసుడు నీకలవాటు, మోస పోవుడు ప్రజలకు అలవాటు అనే కదా నీ నమ్మకం అంటూ తీవ్రంగా స్పందించారు. గత ఎన్నికలకు ముందు రైతుబంధు కోసం 7,200 కోట్ల నిధులు సిద్ధం చేసి రైతుల ఖాతాల్లో వేసేందుకు ఎన్నికల కమిషన్ పర్మిషన్ తీసుకున్నామని.. తెల్లవారితే ఖాతాల్లో వేస్తామని తొర్రూరు సభలో స్వయంగా నేనే ప్రకటించానన్నారు. రైతుబంధు ఖాతాల్లో పడితే నీకు ఓట్లు డబ్బాలో పడవని భయమై, దుర్మార్గంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు ఆపింది నువ్వేనన్నారు. నోటికి కాడికి వచ్చిన బుక్కను ఎగ్గొట్టిన పాపాత్ముడివి నువ్వు అంటూ మండిపడ్డారు. ఇప్పుడైతే రూ.10వేలు, మేమొస్తే రూ.15వేలు అని రైతులను ఊరించి, నమ్మించి ఓట్లు కొల్లగొట్టిన ఘరానా మోసగాడివి నువ్వు అంటూ ఘాటుగా స్పందించారు.పార్లమెంట్ ఎన్నికల ముందు మేము నిలదీస్తే విధిలేక మేము సిద్ధం చేసిన నిధులతో రైతుల ఖాతాల్లో 5వేలే వేశామని.. 7500 ఎందుకు వేయలేదంటూ

## మహా సీఎం రేసు నుంచి తప్పుకున్న ఏక్ నాథ్ షిండే!

- ఇప్పటికీ తేలని మహా సీఎం పంచాయితీ
- రేపటితో తెరపడే అవకాశం
- బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానన్న షిండే
- ఫడ్నవీస్ కు తొలగిన అడ్డంకి!





2

## కేంద్రంపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

- ప్రజలను కాపాడాలని అడిగితే తనపై దాడులు చేయిస్తున్నారని ఫైర్
- ఢిల్లీలో శాంతిభద్రతలను గాలికి వదిలేసిందంటూ కేంద్రంపై మండిపాటు
- శనివారం తనపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ అమిత్ షాపై విమర్శలు


## ఆసీస్ పీఎం ఎలెవన్ తో ప్రాక్టీస్ మ్యాచ్...

- తొలి రోజు టీమిండియాదే పైచేయి
- డిసెంబరు 6 నుంచి భారత్-ఆసీస్ పింక్ బాల్ టెస్టు
- సన్నాహకంగా నేటి నుంచి రెండ్రోజుల ప్రాక్టీస్ మ్యాచ్
- ఆసీస్ పీఎం ఎలెవన్ జట్టుపై టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్

2



## తెలంగాణలో మూడురోజులు వానలు.. హెచ్చరించిన ఐఎండీ



తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. హిందు మహాసముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను నేపథ్యంలో తమిళనాడుతో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోనూ వర్షాలుపడుతాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని అంచనా వచేసింది. సోమవారం నుంచి మంగళవారం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో వానలుపడే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే ఈ నెల 4 వరకు తేలికపాటి జల్లులు పడే సూచనలున్నాయని పేర్కొంది.

## ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

- డాలర్‌ను దూరం పెట్టారంటే పన్నులు 100% పెంచుతామని అల్టిమేటం
- అమెరికాకు ఎగుమతులు చేయలేరని హెచ్చరిక
- అంతర్జాతీయ లావాదేవీలకు డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని వెల్లడి



అంతర్జాతీయ వర్తకంలో డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డాలర్‌ను దూరంపెట్టే ప్రయత్నాలు చేసే దేశాలు అమెరికాతో వర్తకానికి కూడా దూరం కావాల్సిందేనని హెచ్చరించారు. ఈ మేరకు బ్రిక్స్ దేశాలు ఇండియా, బ్రెజిల్, చైనా, రష్యా, సౌతాఫ్రికాలకు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ లావాదేవీలకు డాలర్ స్థానంలో మరో కరెన్సీ వాడాలని ఇటీవల బ్రిక్స్ దేశాలు నిర్ణయించాయి. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని చెప్పారు. అమెరికాకు ఆయా దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై పన్నులు 100 శాతం పెంచుతామని స్పష్టం చేశారు.బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్‌కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటుండదని హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మర్చిపోవాల్సి వస్తుందని వివరించారు. కాగా, అక్టోబర్‌లో రష్యాలోని కజన్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీ వాడాలని నిర్ణయించాయి. దీనివల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపాయి. ఈ మేరకు ఓ డిక్లరేషన్‌పై బ్రిక్స్ దేశాలు సంతకం చేశాయి. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## సాగు సడుగులు ఇరిగిపాయె!

మన దేశంలో ఎక్కువమంది ప్రజలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే, రైతులు బాగుంటే అందరూ బాగున్నట్టేనని పరిగణిస్తాం. పారిశ్రామిక అభివృద్ధి కూడా సాగు పురోగతిపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల జయాపజయాలు గ్రామీణ ఓటర్ల చుట్టే తిరుగుతాయి. రైతు సంక్షేమం, పంట దిగుబడి, మద్దతు ధర మొదలైన అంశాలపై చిత్తశుద్ధి గల నాయకులు దృష్టిపెట్టి దిగుబడి ఎక్కువగా రావాలని కోరుకుంటారు. అందుకోసం నేతలకు వ్యవసాయంలోని లోటుపాట్లు తెలిసి ఉండాలి. స్వయంగా రైతు అయిన కేసీఆర్‌కు రైతు కష్టాలు, సమస్యలు క్షుణ్ణంగా తెలుసు. అందుకే తన హయాంలో రైతు సమస్యలు పరిష్కరించగలిగారు. పదేండ్ల పాలనలో రైతాంగానికి కేసీఆర్ ఎన్నో ప్రత్యేక సదుపాయాలు కల్పించి తెలంగాణ సస్యతను వృద్ధి చేశారు.

ఏవో కథలు చెప్పి గ్రామీణ ఓట్లను కొల్లగొట్టే వారితోనే వ్యవసాయ రంగానికి తీరని నష్టం వస్తున్నది. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నేనూ రైతునే అని చెప్పి, కొత్త ఆశలను రేకెత్తించి రేవంత్‌రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏడాది పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురై మొదట మోసపోయినవారు రైతులే. రైతు శ్రేయోభిలాషి కేసీఆర్‌కు, రేవంత్‌కు ఎలాంటి పోలిక లేదు. ప్రస్తుతం అన్ని పార్టీల లీడర్లలో సాగు జ్ఞానం ఉన్నవారు కేసీఆర్ తర్వాత ఒక్కరు కూడా కానరారు. అందుకే, ఈ ఇద్దరి పాలనలను పోల్చిచూస్తే సాగు రంగానికి కలిగిన మేలు రీత్యా చెప్పరాని అంతరం ఉన్నది. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు పథకాలనే పేరు మార్చి, సొమ్ము పెంచి హైజాక్ చేశారు కాంగ్రెస్ పెద్దలు. చివరికి 'ఉండబట్టలేక ఓటేస్తే ఉన్న బట్ట ఊడిపోయింది' అన్నట్టు కేసీఆర్ హయాంలో అందిన సాయం కూడా రైతులకు దక్కకుండా పోయింది.

2018, కేసీఆర్ పాలనలో మొదలైన రైతుబంధు 11వ విడతగా 2023, 26 జూన్ నాడు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,790 కోట్లు జమయ్యాయి. డిసెంబర్‌లో కాంగ్రెస్ పాలన మొదలైంది. ఇప్పటివరకు మూడు పంటలకు అందవలసిన బంధు సాయం ఆగిపోయింది. రైతుభరోసా ఒక్క సీజన్ ఎగ్గొడితే సుమారు రూ.8 వేల కోట్ల రైతుల సొమ్మును కొట్టేసినట్టే. అర్హులైన రైతుల లెక్క నెలరోజుల్లో తీస్తామని రేవంత్‌రెడ్డి చెప్పి పదకొండు నెలలవుతున్నది.

జనవరిలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రైతుభరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి కొత్త విధి విధానాలు ఉంటాయన్నారు. కొత్త మార్గదర్శకాలతో వానకాలపు పంట నుంచి రైతులకు పెట్టుబడి సాయం అందుతుందన్నారు. జూలై, 2న రైతుభరోసా విధివిధానాల కోసం సబ్ కమిటీ నియమించబడింది. జూలై 15 నాటికి నివేదిక అందజేయాలని, కౌలు రైతులను కూడా అందులో చేర్చేలా చూడాలని ప్రభుత్వం సబ్ కమిటీని కోరినట్టు వార్తల్లో వచ్చింది. ఆ తేదీని, విషయాన్నీ పట్టించుకోని కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క జూలై 30 నాడు హన్మకొండలో రైతుభరోసాపై వర్క్‌షాప్ నిర్వహిస్తూ అభిప్రాయ సేకరణ చేస్తున్నామన్నారు. మరో మూడు నెలల తర్వాత అక్టోబర్ 20న వ్యవసాయ మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'రాష్ట్ర మంత్రివర్గ సబ్ కమిటీ నివేదిక వచ్చాకే, రైతుభరోసాపై విధి విధానాలు ఫైనల్ కాగానే, రాబోయే పంట సీజన్ నుంచి రైతుల ఖాతాల్లో పంట సాయం వేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెట్టుబడి సాయం అందించడమే రాష్ట్ర సర్కార్ లక్ష్యం. దీనికనుగుణంగా క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక రూపొందిస్తుంది' అని అన్నారు.

సాగులో ఉన్న భూములకే తమ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా సొమ్ము ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ మాటలను చెప్తూ ఇప్పటికి రెండు పంట కాలాలు దాటేశారు. యాసంగి పంటలకు కూడా రంగం సిద్ధమౌతున్నా కమిటీ రిపోర్టు వచ్చేలా లేదు. కమిటీ కోతలతో ఆఖరికి మిగిలే వారెందరో, వారికి అందే సొమ్మెంతో అనే నైరాశ్యం ఇప్పటికే రైతుల్లో ఆవరించింది.

రేవంత్‌రెడ్డిని రైతులు నమ్మకపోవడానికి పంట రుణమాఫీయే పెద్ద కారణం. ఇచ్చేశామని సీఎం అంటే, ఇస్తాం.. ఇస్తాం.. అని సాగు మంత్రి అంటున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్నింటి కన్నా పెద్ద దగాగా పంట రుణాల మాఫీ నిలుస్తుంది. వంద రోజుల్లో ఒకే దెబ్బకు రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి, అడ్డగోలు నిబంధనలతో, అరకొర చెల్లింపులతో రైతుల ఆశలను ఖూనీ చేశారు. ఇప్పటికీ అదే డొంక తిరుగుడు సమాధానాలు చెప్తున్నారు. ఆగస్టు 15 నాటికి రూ.18 వేల కోట్లు మాఫీ చేశాం, ఇంకా 20 లక్షల మందికి అమలుచేస్తాం. రూ.2 లక్షల లోపు రుణాలుండి, నిర్ధారణ కాని రైతు కుటుంబాలను గుర్తించి, డిసెంబర్‌లోగా వారికి రుణమాఫీ చేస్తామన్నారు. తెల్ల రేషన్‌కార్డు లేని మూడు లక్షల మందికి కుటుంబ గణన లెక్కలు వచ్చాక రుణమాఫీ చేస్తామని చెప్పారు. రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్నవారు అదనపు డబ్బులు కడితేనే మాఫీ చేస్తామని, దీనికి షెడ్యూల్ ఖరారు చేస్తామని సాగు మంత్రి నెల కిందట అన్నారు. ఏడాది సంబురాల నాటికి కూడా రుణమాఫీ పూర్తికాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ఠగా భావించాలి.

రైతులకిచ్చిన మరో కాంగ్రెస్ హామీ పంటల బీమా. పీఎం ఫసల్ బీమా యోజన సీఈవోతో మార్చి 1న సీఎం సమావేశమై వచ్చే సీజన్ పంటలతో బీమాను చేపడతామన్నారు. ఖరీఫ్ పంటలకు వర్తింపజేస్తామన్న మాట డొల్లగా తేలిపోయింది. రాష్ట్రంలో పంటల బీమాను వచ్చే యాసంగి నుంచి అమలు చేస్తామని, రైతుల తరఫున సర్కారే ప్రీమియం చెల్లిస్తుందని మంత్రి తుమ్మలతో పాటు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కూడా ఈ మధ్య అన్నారు. పంటకాలం మొదలైనా ఇప్పటికీ దీనిపై ఎలాంటి విధి విధానాల రూపకల్పన జరగలేదు.

మొదటి పేజీ తరువాయి

## సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు..

మొన్న వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టినవని.. రైతుబంధును ఆపింది నువ్వు, లేని ఆశలు రేపింది నువ్వు, తీరా అధికారంలోకి వచ్చి ఎగవేసింది నువ్వు.. ఎగ్గొట్టింది మేమా నువ్వా? అంటూ ఫైర్ అయ్యారు. అబద్దానికి అంగీ లాగు వేస్తే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కనే ఉంటదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు కరోనా వచ్చి రాష్ట్ర పరిస్థితి అతలాకుతలం అయిపోయినా కేసీఆర్ రైతు బంధును ఆపలేదని గుర్తు చేశారు. మా హయాంలో మొత్తం 11 విడతల్లో రూ.72,815 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. ఆరు నూరైనా రైతు బంధు ఆపని కేసీఆర్ ఎక్కడా? ఏడాదిలోనే చేతులెత్తేసిన నువ్వెక్కడ ? కేసీఆర్ పేరు ఉచ్చరించే నైతికత కూడా నీకు లేదన్నారు.నీకు దమ్ముంటే, రైతుల మీద నిజమైన ప్రేమ ఉంటే.. నీది నిజమైన ప్రజాపాలనే అయితే సంపూర్ణ రుణమాఫీతో పాటు, వరంగల్ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. అప్పుడు చెయ్యి రైతు పండుగను.. అప్పుడు నీ పరిపాలన విజయోత్సవాలు చేయి అంటూ హితవు పలికారు. ్ర పైన పటారం లోన లొటారం, నీ పాలనంత డంబాచారం.. ఆ డంబాచారంలో భాగమే రైతు పండుగ, విజయోత్సవాలన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును ఆపిన విషయం, అధికారంలోకి వస్తే 15వేలు ఇస్తామని చెప్పిన విషయం.. నీకు గుర్తులేకపోవచ్చు రేవంత్ రెడ్డి. ఆ ఫిర్యాదు కాపీ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను, మీరు మాట్లాడిన వీడియోను పంపుతున్నా చూడాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఆసీస్ పీఎం ఎలెవన్ తో ప్రాక్టీస్ మ్యాచ్...

ఐదు టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ కోసం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. నవంబరు 22న ప్రారంభమైన తొలి టెస్టులో టీమిండియానే విజేతగా నిలిచింది. టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు డిసెంబరు 6 నుంచి అడిలైడ్ వేదికగా జరగనుంది. అయితే, ఈ టెస్టు డే/నైట్ విధానంలో పింక్ బాల్ తో జరగనుంది. అందుకోసం టీమిండియా... ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్ జట్టుతో రెండ్రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతోంది. కాన్ బెర్రాలోని మనూకా ఓవల్ లో నేడు ప్రారంభమైన ఈ మ్యాచ్ లో తొలిరోజున టీమిండియాదే పైచేయిగా నిలిచింది. టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. దాంతో, మొదట బ్యాటింగ్ కు దిగిన పీఎం ఎలెవన్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 43.2 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌట్ అయింది. యువ బౌలర్ హర్షిత్ రాణా 4 వికెట్లతో సత్తా చాటాడు. ఆకాశ్ దీప్ 2, సిరాజ్ 1, ప్రసిద్ధ్ కృష్ణ 1, వాషింగ్టన్ సుందర్ 1, రవీంద్ర జడేజా 1 వికెట్ తీశారు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ జట్టులో ఓపెనర్ శామ్ కోన్ స్టాస్ (107) సెంచరీతో రాణించాడు. మిడిలార్డర్ లో జాక్ క్లేటన్ 40 పరుగులు చేయగా... లోయరార్డర్ లో హన్నో జాకబ్స్ 61 పరుగులు చేశాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆట ముగిసే సమయానికి మొదటి ఇన్నింగ్స్ లో 5 వికెట్లకు 257 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 45, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ 25 (రిటైర్డ్ హర్ట్), శుభ్ మాన్ గిల్ 50 (రిటైర్డ్ హర్ట్) తో ఆకట్టుకున్నారు. ఇక, తెలుగుతేజం నితీశ్ రెడ్డి తన బ్యాటింగ్ విన్యాసాలతో మరోసారి అలరించాడు. వైట్ బాల్ క్రికెట్ తరహాలో ఆడిన నితీశ్ రెడ్డి 32 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ తో 42 పరుగులు సాధించాడు. వాషింగ్టన్ సుందర్ 36 బంతుల్లో 5 ఫోర్లతో 42 పరుగులు చేసి క్రీజులో కొనసాగుతున్నాడు. జడేజా 27 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ బౌలర్లలో చార్లీ ఆండర్సన్ 2, లాయిడ్ పోప్ 1, మాట్ రెన్షా 1, జాక్ క్లేటన్ 1 వికెట్ తీశారు.

## కాంగ్రెస్ పై కరీంనగర్ బిజెపి "చార్జిషీట్"

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు... అన్ గ్యారంటీ లు ..
- ప్రజలను మోసం చేశామని విజయోత్సవాలు చేసుకుంటున్నారా..?
- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుంది...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**కరీంనగర్ తెలంగాణవీణ**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆదివారం రోజున కాంగ్రెస్ పై చార్జిషీట్ విడుదల చేసింది . బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి చార్జి షీట్ విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమకు ద్రోహం చేసిందన్న ఆగ్రహం ప్రజల్లో తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో లోని హామీలు, ఆరు గ్యారంట ల అమలుపై కాంగ్రెస్ దాటవేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని, నేడు ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీగా మారాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం గత 11 నెల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని ఆయన సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళలను మహాలక్ష్మి పథకంతో, రైతు భరోసాతో రైతులను, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదలను, యువ వికాసంతో విద్యార్థిని విద్యార్థులను, చేయుత పథకంతో పెన్షన్ దారులను , ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజానీకాన్ని దారుణంగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అంటేనే నయ వంచన, మోసం అనే భావన ఏర్పడింద న్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై వ్యతిరేకతతో ఉంటే విజయోత్సవ సభలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను , మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు.



## భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను కలిసిన

- మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**తెలంగాణవీణ డిసెంబర్ 1 కల్వకుర్తి**

ఈనెల 08వ తేదీ ఆదివారం నాడు తలకొండపల్లి చౌరస్తా రంగారెడ్డి జిల్లా లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్ -డాక్టర్ భావన వివాహ రిసెప్షన్ (విందు) కు రావలసిందిగా భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కని నందిని నగర్ హైదరాబాద్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ సైన్యం దారమోని గణేష్ సిద్ధమోని రమేష్ గౌడ్ బుచ్చి బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## మహా సీఎం రేసు నుంచి తప్పుకున్న ఏక్ నాథ్ షిండే!

మహారాష్ట్ర సీఎం పదవిపై నెలకొన్న ఉత్కంఠ దాదాపు తొలగిపోయినట్టే. తదుపరి ముఖ్యమంత్రి రేసు నుంచి ఏక్ నాథ్ షిండే తప్పుకున్నట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది! బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా పాటిస్తానని షిండే స్పష్టం చేశారు.ప్రస్తుతం ఏక్ నాథ్ షిండే ఆపద్ధర్మ సీఎంగా కొనసాగుతున్నారు. ఇటీవల మహాయుతి కూటమి నేతలు కీలక సమావేశం ఏర్పాటు చేయగా, ఉన్నట్టుండి షిండే అనారోగ్యం పేరిట తన స్వగ్రామం వెళ్లిపోవడంతో ఆ సమావేశం జరగలేదు. దాంతో, సీఎం పదవిపై పీట ముడి పడింది. ఇవాళ మీడియాతో మాట్లాడిన షిండే.... సీఎం పదవి అంశంపై స్పందించారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై రేపు (సోమవారం) నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "నేను ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట జవదాటనని బేషరతుగా మద్దతు ఇచ్చాను. మహారాష్ట్ర కోసం వారు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని తెలిపాను" అని షిండే వెల్లడించారు. అంతేకాదు, షిండే తన అస్వస్థత గురించి తొలిసారిగా మాట్లాడారు. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నానని, ప్రస్తుతం తన స్వగ్రామం దరే తాంబ్ లో విశ్రాంతి తీసుకుంటున్నానని చెప్పారు. గత రెండున్నరేళ్లుగా విశ్రాంతి తీసుకోకుండా పనిచేశానని, అందుకే ఇప్పుడు అనారోగ్యానికి గురయ్యానని వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. సొంతంగా బీజేపీ 132 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. శివసేన (షిండే) 57 స్థానాలతో సరిపెట్టుకుంది. దాంతో, బీజేపీ నేత, గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర తదుపరి సీఎం రేసులో ముందు నిలిచారు. ఫడ్నవీస్ నే తదుపరి సీఎం చేయాలన్నది బీజేపీ అధిష్ఠానం నిర్ణయంగా తెలుస్తోంది. ఇప్పుడు షిండే వ్యాఖ్యలతో ఫడ్నవీస్ కు ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్టే భావించాలి. ఏదేమైనా రేపటితో ఈ సస్పెన్స్ కు తెరపడనుంది.

మొదటి పేజీ తరువాయి

## కేంద్రంపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజలను కాపాడాలని అడిగినందుకు కేంద్ర ప్రభుత్వం తనను టార్గెట్ చేసిందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఢిల్లీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళితే పరిష్కారం చూపిస్తుందని తాను భావించానని కేజ్రీవాల్ చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించి చర్యలు చేపడతారని భావించా కానీ తననే టార్గెట్ చేస్తారని, ఇలా దాడులు చేపిస్తారని అనుకోలేదని మండిపడ్డారు. శనివారం సాయంత్రం మాలవీయ నగర్ లో పాదయాత్ర చేసిన కేజ్రీవాల్ పై ఓ వ్యక్తి దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే.చేతిలోని లిక్విడ్ ను కేజ్రీవాల్ పైకి విసిరాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసులు ఆ వ్యక్తిని విచారిస్తున్నారు. తాజాగా ఈ ఘటనను ప్రస్తావిస్తూ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాగా, వచ్చే ఏడాది జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కానీ కూటమిలోని ఇతర పార్టీలతో కానీ ఆప్ కలిసి పోటీ చేసే అవకాశం ఉందా అని మీడియా ప్రశ్నించగా... అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని, ఆ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రయత్నం తాము చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని వివరించారు.

### కేజ్రీవాల్ కు మాత్రమే ఇలా జరుగుతుందేంటి: బీజేపీ లీడర్ సెటైర్లు

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ పై శనివారం జరిగిన దాడిని, దీనిపై ఆయన కేంద్రంపై చేసిన ఆరోపణలను బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ ఖండించారు. కేజ్రీవాల్ కు మాత్రమే ఇలాంటి ఘటనలు జరుగుతాయి ఎందుకని అంటూ ఢిల్లీ వాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు. మాలవీయ నగర్ లో కేజ్రీవాల్ పై జరిగిన లిక్విడ్ దాడి ఆప్ చేసిన స్టంట్ అని, ప్రజల్లో సింపతీ పొందేందుకు ఆ పార్టీ స్వయంగా ఈ ప్లాన్ చేసిందని సచ్ దేవ ఆరోపించారు. కేజ్రీవాల్ పై పోసింది నీళ్లే తప్ప ఆప్ నేతలు ఆరోపిస్తున్నట్లు స్పిరిట్ కాదని వివరించారు. ఈ విషయంపై పోలీసులు స్పష్టత ఇచ్చారని సచ్ దేవ గుర్తుచేశారు.

## శబరి గిరీసా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- గోదావరి అంజిరెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

**రామచంద్రపురం : డిసెంబర్ 01, తెలంగాణవీణ :**

రామచంద్రపురం పట్టణంలో గురు స్వామి చిన్న మైల్ మల్లికార్జున రెడ్డి, చిన్న మైల్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి రెడ్డి మరియు గురు స్వామి ఉమామహేశ్వర స్వామి సమక్షంలో శబరగరీసా అయ్యప్ప స్వామి మహా పడిపూజ శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి మరియు కుటుంబ సభ్యులు హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి 18 మెట్ల పడి పూజ నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో అనేకమంది అయ్యప్ప భక్తులు శరణు ఘోషతో పడి కార్యక్రమాన్ని తిలకించడం జరిగింది. ఈ పడి పూజకు పెద్ద మైల్ గోపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు దేశ్ పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలకూరు రాజశేఖర్ రెడ్డి, రాములు, ఈర్ల రాజు, గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సునీత లక్ష్మారెడ్డి, శంకర్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## రోడ్డు ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల ఆందోళన....

### ఫిర్యాదులు చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు...

### దర్జాగా రోడ్డు ఆక్రమణ, మెట్ల నిర్మాణం...









**తెలంగాణవీణ, కాప్రా :**
కాప్రా సర్కిల్ శివానగర్ కాలనీ రోడ్డును అక్రమించుకొని నిర్మిస్తున్న నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కాలనీ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. కాలనీ 30 పీట్ల రోడ్డును ఆక్రమించుకొని చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. నిర్మాణం ప్రారంభం లో అధికారులకు ఫిర్యాదు చేసిన భవనం పూర్తయ్యే వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు . ఇప్పుడు అప్పుడు అంటూ అధికారులు కాలయాపన చేస్తూ భవన నిర్మాణం పూర్తయే వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు . రోడ్డును అక్రమించుడే కాకుండా సదరు నిర్మాణదారుడు రోడ్డుపైనే మెట్లు వేసి నిర్మాణం చేపట్టిన అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ విషయమై సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి, టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు ఆక్రమణ పై తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తమ ఆందోళన మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కనకాచారి,ఉపాధ్యక్షులు జి ఎన్ మూర్తి, ప్రతిమ, వెంకన్న, రాకేష్, సుబ్రమణ్యం, రామేశ్వర్ రావు, రాజు, ఫని, మనోహర్,ప్రసాద్ రెడ్డి, రాజీవ్ కుమార్,సంతోష్,భాను ప్రకాష్,మల్లికార్జున, అమిత్ రామాంజనేయులు తో పాటు పలువురు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు....**

కాప్రా సర్కిల్ శివానగర్ కాలనీ ప్రధాన రోడ్డు పక్కనే నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినా అధికారులు పట్టించుకోవటం లేదనీ, తీసుకున్న నిర్మాణాలకు చేపట్టిన కట్టడాలను ఏలాంటి సంబంధం లేకుండా చేపట్టారన్నారు. ఇంటి అనుమతులు తీసుకుని పూర్తిగా కమర్షియల్ నిర్మాణాలు చేపట్టినా అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవటంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని ఆర్భటపు ప్రకటలు చేసే అధికారులు ఇక్కడి కట్టడాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపైన తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ఆర్యవైశ్యల అన్నప్రసాధవితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**
యాదగిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద యాదగిగుట్ట స్థానిక ఆర్యవైశ్యల ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ముందుగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజ చేసి అన్నప్రసాధాన్ని ప్రారంభించారు.ఆ తర్వాత వచ్చిన యాదగిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్తులకు, ప్రయాణీకులకు,స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.




## బయ్యారం హై వే రోడ్ ప్రక్కనే చాపల వ్యాపారుల గలీజ్ దందా

**బయ్యారం డిసెంబర్, 1(తెలంగాణవీణ )**
బయ్యారం బస్ స్టాండ్ సెంటర్ నిత్యం వ్యాపారులు, రైతులు, విద్యార్థులు ప్రయాణికుల చేత నిత్యం రద్దిగా ఉంటుంది.ఇలాంటి రద్దీ ప్రదేశములో ట్రాఫిక్ కి అంతరాయం కల్పిస్తూ ఆ ప్రాంతాన్ని మొత్తం ఈగల మయం చేస్తున్నారు. బయ్యారం ఎస్ ఐ కి, సి ఐ కి మరియు జగ్గుతండా కార్యదర్శికి కప్లైంట్ చేసిన ఫలితం లేకుండా పోయింది. ఎమ్ డి ఓ మరియు ఎమ్ ఆర్ ఓ ఈ ప్రాంతాన్ని పరిశీలించి చాపల వ్యాపారులను ఊరు బయట పెట్టించాలని అదే విదంగా చిరు వ్యాపారస్థులను కూడా సంత రోడ్ లో పెట్టే విదంగా చర్యలు తీసుకోవాలని ఈ వ్యాపారుల దగ్గర వెనుక కాంప్లెక్స్ యజమానులు ఒక్కొక్కరి దగ్గర రోజుకు వంద రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్లు చర్చించుకుంటున్న వ్యాపారులు.





G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## క్రైస్తవ మందిరాల అభివృద్ధికి కృషి చేస్తా..

### ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**
కంటోన్మెంట్ రెండో వార్డు ఇందిరమ్మ నగర్, రసూల్ పుర లో న్యూ లైఫ్ ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన థాంక్స్ గివింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అందరూ పాస్టర్ల ఆశీర్వదం తోనే తాను ఎమ్మెల్యే గా గెలవగలిగానని అన్నారు. నియోజకవర్గంలో క్రైస్తవ మందిరాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే అర్హులైన పేదలకు డబల్ బెడ్రూం ఇండ్లు ఇప్పిస్తామని హామి ఇచ్చారు. గత ప్రభుత్వం లాగా కాకుండా నిత్యం ప్రజల సంక్షేమం కోసమే పాటుపడుతుందని,ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రజాపాలన క్యాంపు లు ఏర్పాటు చేస్తున్నామని అందులో సమస్యలు పరిష్కారిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ నేమయ్య, కంటోన్మెంట్ ఎస్టీ చైర్మన్ యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామ్ సన్ రాజు, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాదంతో పెంకు ఇల్లుధ్వంసం

**తెలంగాణవీణ వలిగొండ మండలం డిసెంబర్ 01**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్డరేపాక గ్రామానికి చెందిన కోమండ్ల బిక్షపతి పెంకు ఇల్లుశుక్రవారం రోజున అగ్ని ప్రమాదం తో కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న గుర్రం లక్ష్మారెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన బాలస్వామి, జహంగీర్ నరసింహ నరేష్ కుమార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాప్రసాద్ కన్నె స్వామి ఇంట్లో కన్నుల పండుగగా అయ్యప్ప పడిపూజ

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**
లాలాగూడ శాంతినగర్ లో దుర్గాప్రసాద్ కన్నె స్వామి నివాసంలో అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గుప్త గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ తో అయ్యప్పకు అభిషేకం చేశారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. గురుస్వాములు పాడిన అయ్యప్ప భక్తి పాటలతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ పూజలో ఎల్.ఎల్.బి శ్రీనివాస్ గురు స్వామి, శ్రీను గురు స్వామి, మహేష్ గురు స్వామి, గణేష్ యాదవ్ గురు స్వామి, సింగం రవి గురుస్వామి, వెంకటేష్ గురు స్వామి, అనిల్ గౌడ్, గోవర్ధన్ గురుస్వామి, దుర్గాప్రసాద్ కన్నె స్వామి మాతా పిత జ్యోతి, సాంబశివరావు లు, బంధుమిత్రులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని తరించారు.



## మాలల సింహ గర్జన సభకు తార్నాక నుంచి తరలిన మాలలు.

**తెలంగాణ వీణ/తార్నాక:**
మాలహానాడు ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన మాలల సింహగర్జన బహిరంగ సభకు ఆదివారం తార్నాకలోని చింతల్ బస్తీ నుంచి అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు తుంగ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మాలలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ మూల సూత్రాలకు విరుద్ధమన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లను మార్చే శక్తి ఎవరికీ లేదన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టిన శక్తులను అడ్డుకునేందుకు దళితులంతా సంఘటితం కావాలనీ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం కోసం మాలలు, మాదిగలూ అందరూ కలిసి పోరాటాలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాజయ్య, సుద్దాల సురేష్, నర్సింగరావు, మనోహర్, బాలు, తుంగ నర్సింగరావు, కాంతమ్మ, మౌనిక, మంజుల, కిష్టాబాయి, రాజు తదితరులున్నారు.





# నేడు బండతిమ్మాపూర్ కు సీఎం రేవంత్ రెడ్డి రాక

**తెలంగాణ వీణ ములుగు**

ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ లీవర్ కోకోకోలా బేవరేజెస్ కంపెనీ ప్రారంభోత్సవానికి నేడు సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ఆదివారం బండ తిమ్మాపూర్ కంపెనీలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే టి. నర్సారెడ్డి , టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై కంపెనీ ప్రతినిధులతో చర్చించారు.అలాగే పోలీస్ బందోబస్తు పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెలీప్యాడ్ ను పర్యవేక్షించారు సీఎం పర్యటనకు నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





# మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం..

**తెలంగాణవీణ , కాప్రా**

శ్రీ మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహించే అమావాస్య అన్నదాన కార్యక్రమం ఆదివారం కుషాయిగూడ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీ పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం అనువంశిక చైర్మన్ సంకురి శ్రీనివాస్ గౌడ్ అతిథిగా హాజరై పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువ నాయకుడు సింగిరెడ్డి వికాస్ రెడ్డి తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ మారుతీ మిత్ర మండలి అధ్యక్ష కార్యదర్శులు గురుమంచి అశోక్ చారి, వరుగంటి హనుమంతు లు మాట్లాడుతూ... కుషాయిగూడ లోని పలువురు యువకుల ఆధ్వర్యంలో శ్రీ మారుతి మిత్ర మండలి గా ఏర్పడి ప్రతినెల అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, తమ సంస్థ ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ కమిటీ సభ్యుల ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మచ్చ బాబు, అమరచారి, సభ్యులు వేణుగోపాల్ చారి, కాసుల శ్రీకాంత్ గౌడ్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కొమురెల్లి సుధాకర్ రెడ్డి, ఫణి, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

**సాయిబాబా మందిరంలో అమావాస్య అన్నదానం..**

వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కూడలి లో అమావాస్య అన్న ప్రసాద వితరణ ఆదివారం సాయిబాబా మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి కౌడ మధుసూదన్ గుప్త పాల్గొన్నారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కు ఈనెల పింఛన్ రూ. వెయి రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రామిణి తిరుమలేశ్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు వై వి యు నాగేశ్వర్ రావు గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్త, అమర కృష్ణ గుప్త, బల్లి శ్రీధర్ గుప్త, కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్త, ఉప్పల ఆంజనేయులు గుప్త, రాయికంటి వేణు గుప్త, సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాయికంటి ముత్యాలు, ఉట్కూరి రమేష్ గుప్త, బస్సా శ్రీనివాస్ గుప్త, పెద్ది శ్రీనివాస్ గుప్తా, పెద్ది నవీన్ గుప్తా, గజ్జల రమేష్





గుప్తా, కూరపాటి పవన్ గుప్త, అర్థం శ్రీనివాస్ గుప్తా, నంబూరి నాగేంద్ర గుప్త, మడిపడిగా నాగరాజ్ గుప్తా, నాళ్ల సతీష్ గుప్తా, ఎనిశెట్టి మురళి గుప్తా, రాజూరి జగదీష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**తెలంగాణ వీణ/ఓయూ:**

గుట్టునప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ వ్యభిచార గృహంపై నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్, ఓయూ పోలీసులు దాడి చేసిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ఉగాండా దేశానికి చెందిన నైబరే డోరీన్(42), కోముహంగి రీటా(22) ఈ ఇద్దరు %×% మహిళలు తార్నాక నాగార్జున నగర్ కాలనీలో గత నాలుగు నెలల క్రితం ఓ ఇంటిని అద్దెకు తీసుకుని గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఆ వ్యభిచార గృహంపై దాడి చేయగా ఓ విటుడు ఉప్పల్కు చెందిన పోట్టూరి ఆంజన్కుమార్తో రెడ్ హాండెడ్గా పట్టుబడ్డారు. ఈ సోదాల్లో ఇద్దరు మహిళలు, ఓ విటున్ని అదుపులులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 160 కామసూత్ర కండోమ్ స్ట్.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలి - చైర్మన్ చంద్రారెడ్డి

**తెలంగాణవీణ, కీసర :**

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. ఆదివారం నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా శివాలయం టెంపుల్ నుండి ఎస్వీ నగర్ రోడ్డు వరకు ప్రధాన రహదారిని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులోని మెయిన్ రోడ్డు, రోడ్డు యందు గల రాళ్లు, మట్టి కుప్పలు, పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డులలో స్థానిక కౌన్సిలర్లు డ్రైనేజీ, రోడ్లను పారిశుధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు అన్నంరాజు సుమిత్ర సురేష్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కొమిరెల్లి అనితా సుధాకర్ రెడ్డి, మేనేజర్ కె. చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# గుడిమల్కాపూర్ పూల మార్కెట్లో అక్రమ షాపులు...: అండగా ఎంఎల్ఏ లు...

**హైదరాబాద్,కార్వాన్: తెలంగాణవీణ**

గుడిమల్కాపూర్ పూల మార్కెట్ లో అధికారులంటే లెక్కలేనితనం కనిపిస్తుంది. ఇక్కడ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న షాపులను గత సంవత్సరం అధికారులు తొలగించారు . అయితే అదే చోట శనివారం మార్కెట్లో తాత్కాలికంగా షాపులను ఏర్పాటు చేసేందుకు ముగ్గులు పోసి తాత్కాలిక రాడ్లను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని అడ్డుకున్నారు . ఇంతలో అక్కడికి రంగ ప్రవేశం చేసిన కార్వాన్, నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేలు కౌసర్ మొయినుద్దీన్ మాజీద్ హుస్సేన్లు దగ్గర ఉండి ఏర్పాట్లను నిర్వహించారు. చేసేది ఏం లేక మార్కెటింగ్ శాఖ అధికారులు ఉన్నతాధికారులకు తెలియజేశారు. అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఊరుకునేది లేదని వెంటనే ఉన్నతాధికారుల అనుమతితో కూల్చివేసేందుకు చర్యలు తీసుకుంటామని మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ పేర్కొన్నారు. పూల మార్కెట్లో ఇప్పటికే షాపులు ఎక్కువయ్యాయని పూలు తెచ్చిన రైతుల వాహనాలను పార్కింగ్ చేసేందుకే స్థలం లేకుండా పోయిందని కొత్తగా ఇచ్చే వారికి రిటైల్ కూరగాయల మార్కెట్ లో షాపులో అనుమతి ఇవ్వాలని ప్రస్తుతము ఉన్న మార్కెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాల్ వాపోయారు. పండుగలు వచ్చిందంటే చాలు స్థానిక కాలనీలో కూడా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని అంతేకాకుండా మార్కెట్లోని రాలేని పరిస్థితి నెలకొంటుందని, అందుకోసం అధికారులు గ్రహించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారు మార్కెటింగ్ శాఖ అధికారులను కోరారు. గత సంవత్సరం ఆగస్టు 17న అనుమతులు లేని 71 షాపులను తొలగించిన విషయం తెలిసింది. వీరందరికీ షాపులను ఏర్పాటు చేస్తే మార్కెట్లో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని వారు ఆరోపించారు.



# అయ్యప్ప స్వాముల పాదయాత్ర....

**తెలంగాణవీణ, కీసర**

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కీసర శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి చిఆలయం వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్ర నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు 150 మంది స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములకు కీసరలో భిక్ష ఏర్పాటు చేసి, తిరుగుప్రయాణం చేశారు. పాదయాత్రలో గురుస్వాములు సోమేష్, బాబురావు, శ్రీను, యాదిలాల్, రేగలసతీష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కార్తీక్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నర్సింహారెడ్డిలతో పాటు పలువురు అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



# నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి పట్టభద్రుల విశేష స్పందన

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-01తెలంగాణవీణ**

కరీంనగర్ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కరీంనగర్ నిజామాబాద్,మెదక్, అదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి వందలాదిమంది పెద్దపల్లి పట్టభద్రుల స్వచ్ఛందంగా హాజరై, వారి అభ్యర్థిత్వానికి మద్దతుగా విశేష స్పందన కనబరిచారు.అనేక బస్సులలో వందలాది గ్రాడ్యుయేట్లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిష్ణాష్టతులైన సిబ్బందిచే మూడు బ్యాచులలో డిసెంబర్ మూడు నుంచి ఉచితంగా టెట్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తానని ప్రకటించారు. ప్రతి లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో తనకు మద్దతు ఇస్తున్న ప్రతి పట్టభద్రుని పక్షాన ప్రశ్నించే గొంతు గా శాసనమండలిలో అడుగుపెట్టడానికి ప్రతి పట్టభద్రుడు సైనికునిగా పనిచేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పలు ప్రాంతాలలో స్వచ్ఛందంగా తాను చేసిన సేవా కార్యక్రమాలను వివరిస్తూ, హుస్నాబాద్ లో మినరల్ వాటర్ ప్లాంట్, ఆదిలాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కా.గజ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం, రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంగా ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల అభయమిచ్చారు. ప్రతి పట్టభద్రుడు ఆలోచించి లక్ష యాభై వేల పైచిలుకు ఓట్లను నమోదు చేసిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపు శిఖరాన్ని తాకేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల పక్షాన న్యాయవాది వంగల రవీందర్,డాక్టర్ జవ్వాజి,రాజేష్, అక్క పాక తిరుపతి, రామస్వామి,నర్సింగు, శ్రీనివాస్,తిరుపతి, ప్రైవేటు ఉపాధ్యాయులు శిరీష,స్వప్న,రూబియా,సానియా తో పాటు పలువురు పట్టభద్రులు పాల్గొన్నారు..




# వ్యాసరచన పోటీలకు అనూహ్యస్పందన

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని చింతలపాలెం మండల %వీ=జ% భవనంలో మండల విద్యాధికారి నారఫరాజు.శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది .ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ఈ పోటీలకు అనూహ్యమైన స్పందన వచ్చింది .మండలంలోని వివిధ పాఠశాలల నుండి 64 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు.



తెలంగాణ వీణ

జనరల్

02 సోమవారం, డిసెంబర్ 2024

# పల్లవి మోడల్ స్కూల్ లో ముగిసిన రాష్ట్రస్థాయి టెన్నిస్ వాలీబాల్ చాంపియన్షిప్..

**హైదరాబాద్, తెలంగాణ వీణ....**

తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్లో మూడవ తెలంగాణ టెన్నిస్ వాలీబాల్ స్టేట్ ఛాంపియన్‌షిప్, 2024 ఘనంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్, తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్ స్పాన్సర్‌తో నిర్వహించిన ఈ ఆట 2024, నవంబర్ 30న ప్రారంభమైంది. ఇందులో జనగాం, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వరంగల్, మెదక్, ఆదిలాబాద్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, కొత్తగూడెం, నల్గొండ జిల్లాల నుంచి సుమారు 200 మంది పాల్గొన్నారు. టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహం, టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి బాలరాజ్, పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి సాగర్ ముఖ్య అతిథులుగా హాజరై ఆటను ప్రారంభించారు. మినీ గర్ల్స్, మినీ బాయ్స్, యూత్ గర్ల్స్, యూత్ బాయ్స్ అనే 4 విభాగాల్లో మొత్తం 56 జట్లు పాల్గొన్నాయి.రెండు రోజుల గట్టి పోటీ తర్వాత, డిసెంబర్ 1వ తేదీన పోటీలు ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జాతీయ టెన్నిస్ వాలీబాల్ క్రీడాకారుడు శ్రీ శివశంకర్ వరప్రసాద్ యాదవ్, గౌరవ అతిథిగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. ఆనంద్ హాజరయ్యారు.ముగింపు కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా అవార్డులు పంపిణీ చేశారు. మినీ బాలికల విభాగంలో వరంగల్ జట్టు ప్రథమ, జనగాం ద్వితీయ బహుమతి సాధించారు. మినీ బాలుర విభాగంలో హైదరాబాద్‌కు ప్రథమ, రంగారెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచాయి. యూత్ గర్ల్స్‌లో హైదరాబాద్ జట్టు ప్రథమ బహుమతి సాధించగా, జనగా%శీ% ద్వితీయ స్థానంలో నిలిచింది. యూత్ బాలుర విభాగంలో సంగారెడ్డి ప్రథమ స్థానం, సిద్దిపేట ద్వితీయ స్థానంలో నిలిచాయి.అన్ని జట్లలో జాతీయ స్థాయికి ప్రాతినిధ్యం వహించే ఉత్తమ ఆటగాళ్లను కూడా ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని తిరుమలగిరిలోని పీఎంఎస్‌కు చెందిన అభిషిక్త, వైశాలి, భావన, జనగా%శీ% కు చెందిన ఐశ్వర్య, స్వస్తిక, వరంగల్‌కు చెందిన నిహారిక, శ్వేతలతో పాటు మరికొంత మంది ఎంపికయ్యారు.గెలుపొందిన విజేతలను అతిథులు అభినందించారు. అలాగే క్రీడలలో పాల్గొన్న వారందరినీ అభినందిస్తూ, వారిని ఆటలు మెరుగయ్యేలా ప్రోత్సహించారు. ఈ రెండు రోజుల పోటీలకు సాయం అందించిన పల్లవి మోడల్ స్కూల్ సిబ్బంది, యాజమాన్యాన్ని అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైనందుకు, పాల్గొన్నందుకు, మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ పల్లవి మోడల్ స్కూల్ అడ్మిన్ ఆఫీసర్ ప్రసాద్ కార్యక్రమాన్ని ముగించారు.







# సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కు మాలల సింహగర్జనకు తరలి వెళ్లిన మాల సంఘం నేతలు

**తెలంగాణ ,వీణ, ,మల్కాజ్గిరి..**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన సభకు వెళ్లే ముందుగా ఆనంద్ బాగ్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా మల్కాజ్గిరి చౌరస్తా మీదుగా మిర్జాలగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ర్యాలీగా పరేడ్ గ్రౌండ్ కు మాలల సింహ గర్జన సభకు భారీగా తరలి వెళ్లారు. తరలి వెళ్లిన నాయకులు మాల సంఘం నాయకులు ఎస్సార్ ప్రసాద్, చంద్రశేఖర్,ఇందిరా ప్రియదర్శిని, నాగరాజు, సానాది శంకర్, యాది, కుమార్ ,రాఘవన్, సత్యనారాయణ, ప్రతాప్, లక్ష్మీపతి, శ్యామ్ రావు, మహిళలు తరలి వెళ్లారు మల్కాజ్గిరి చౌరస్తా నుండి ర్యాలీగా..మాల సంఘం నాయకులు రాహుల్ అంజయ్య ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా నుండి ర్యాలీగా ఆనందబాబు చౌరస్తా చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లారు. తరలి వెళ్లి నాయకులు మాల సంఘం నాయకులు ఉపేందర్, గంగాధర్ కృష్ణ ,గణేష్ నీలం సతీష్ , అనేకమంది మాల సంఘం నాయకులు తరలి వెళ్లారు





# స్వామియే ' శరణం అయ్యప్ప......

## మొగుళ్ళపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం....

## 15 ఏండ్లుగా 41రోజులపాటు స్వాములకు అన్న ప్రసాదం...

**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

సేవా కార్యక్రమాలలో భాగంగా సెంట్రల్ సెన్సార్ బోర్డ్ సభ్యులు డా? ఉపేందర్ మొగుళ్ళపల్లి గురుస్వామి ఆధ్వర్యంలో గత 15 ఏండ్లుగా 41రోజులపాటు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అయ్యప్ప స్వాములకు సేవలందిస్తూ పలువురి ప్రశంసలందుకుంటున్నారు. ఈసారి 26వ మాలదారణతో 41రోజుల పాటు సుమారు 2000 స్వాములకు అన్న ప్రసాదం అందిస్తూ స్వామీ సేవలో ఉన్నారు.

**కఠిన నియమాల**
**మాల అయ్యప్ప దీక్ష..**
**' కార్తీక మాసంలో**
**ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు**
**నలభై ఒక్కరోజు**
**ఉదయం సాయంత్రం చన్నీటి స్నానం**
**' శబరిమలలో 60 శాతం**
**మంది భక్తులు తెలుగు**
**రాష్ట్రాల వారే...**

శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీమా సం పూజలు ప్రారంభం కావడంతో అత్యంత కఠిన నియమాలతో కుడిన అయ్య ప్ప స్వామి దీక్షలను నగరంలోని పలు అయ్యప్ప ఆలయాలల్లో భక్తులు స్వీకరిస్తున్నారు. శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం కావడంతో అయ్యప్ప ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తన అయ్యప్ప దీక్ష తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది భక్తులు కార్తీకమాసం రాగనే దీక్షలు స్వీకరిస్తారు. 41 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఇరుముడి(నెయ్యితో నింపిన కొబ్బరికాయ)తో శబరిమల ఆలయానికి చేరుకుంటారు. కఠిన నియమాలతో కూడి న అయ్యప్ప దీక్షను పురుషులు ఎవరైనా తీసుకోవచ్చు, 12 సంవత్సరాలలోపు, 50 సంవత్సరాలు పూర్తి అయిన మహిళలు మాత్రమే స్వీకరించాలి. అయ్యప్ప మాల వేసుకునే వారు నలబై ఒక్క రోజుల దీక్షను పూర్తి చేయాలి. దీక్ష స్వీకరిం చిన వారు తప్పనిసరిగా నల్ల రంగు దుస్తువులు మాత్రమే దరించాలి. మాల వేసు కునే వారు గురుస్వామితో గాని అయ్యప్ప స్వామి ఆలయంలోని పూజారులచే దీక్ష తీసుకోవచ్చు.







### కఠిన నియమాల అయప్ప దీక్ష...

అన్ని దీక్షలలోకెల్ల అత్యంత కఠిన, నియమాల దీక్ష అయ్యప్ప దీక్ష, మాల వేసు కున్న నాటి నుంచి ప్రతి రోజు ఉదయం సుర్యోదయంకు ముందు, సాయంత్రం సూర్యస్థమయం తర్వాత చన్నీటి స్నానం చేసి విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్య స్వా మి, అయ్యప్ప స్వామిలకు పూజ నిర్వహించుకోవాలి. ఏకభుక్తనాం (రోజు మ ధ్యాహ్నం ఒక పూట మాత్రమే భోజనం చేయాలి) సాయంత్రం పూజ అనంతరం అల్పహారం తీసుకోవచ్చు. దీక్ష చేసే నలభై ఒక్క రోజు సన్నిదానం (అయ్యప్ప చిత్రపటం ఏర్పాటు చేసుకున్న స్థలం)గాని, ఏదైనా ఆలయంలో మాత్రమే నిద్రిం చాలి. దీక్ష స్వీకరించాక మనకంటే చిన్నవారు, పెద్ద వారు అయినస్వామి అని సంభోదించాలి. దేవుడికి అందరు సమానమని చెప్పేందుకు ఇది నిదర్శనం. మో దటి సారి మాల వేసుకున్న అయ్యప్ప స్వాములను కన్నె స్వామి అని, రెండవ సా రి కత్తి స్వామి, మూడవ సారి గంటస్వామి, నాల్గవ సారి గద స్వామి, ఐదవ సా రి పేరు స్వామి, ఆరవ సారి నుంచి గురుస్వామి అని సంభోదిస్తారు.

### భక్తి శ్రద్ధలతో శభరిమల యాత్ర...



నలభై ఒక్క రోజు రోజుల పాటు కఠిన నియమాలతో దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్పలు సమీపంలోని అయ్యప్ప ఆలయంలో గాని మరేదైన గుడిలో గురుస్వాముల సమ క్షంలో ఇరుముడి(నేతితో నింపిన కొబ్బరికాయ)ని పుజారులు కడుతారు. ఇరు ముడి కట్టుకుని తల్లిదండ్రుల, గురుస్వాముల పాదాలకు నమస్కరించి అయ్యప్ప నామస్మరణతో యాత్రను ప్రారంభించాలి. శబరిమలకు బయలుదేరే అయ్యప్ప లు పాధాయాత్రగా, బస్సులో, సొంత వాహనంలో, ట్రైన్లో, విమానంలో వివిధ మార్గాలలో కేరళ రాష్ట్రంలోని పంబా నదీకి చేరుకుంటారు. పంబా చేరుకున్న అయ్యప్పలు నదీలో స్నానం చేసిన అనంతరం పూజ చేసుకుని పంబా నది నుం చి ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయాకికి ఆరు కిలోమీటర్లు నడకదారిలో చేరుకుం టారు. ఆలయం ముందు ఉన్న బంగారు మెట్లు ఎక్కి అయ్యప్ప దర్శణం చేసు కున్న అనంతరం ఇరుముడిలో తీసుకువెల్లిన కొబ్బరి కాయలోని నెయ్యిని స్వా మివారికి అభిషేకం చేయడంతో దీక్ష పూర్తి అవుతుంది అయ్యప్ప మాలను ధరించిన వెంటనే ప్రతి ఒక్కరిలోనూ నేను అన్న భావన తొలగిపోతుంది. శరీరానికి ఉండే పేరు, వాటి కోసం ధరించే దుస్తులు, తీసుకునే ఆహారం, శారీరక సౌఖ్యాలు, ఆచార వ్యవహారాలు, దినచర్య అంతా కూడా మాల వేసుకోగానే పూర్తిగా మారిపోతాయి. అందుకే అయ్యప్ప మాలను ధరించిన వ్యక్తిని అంతర్ధానంలో భగవంతుడి స్వరూపంగా జీవులందరిలోనూ దేవుడు ఉన్నాడనే భావనతో 'స్వామి' అని పిలుస్తారు. దీక్ష పవిత్రమైనది కటినమైనది ఏదైనా చెప్పడం తేలిక చేయడం కష్టం సర్వే జనః సుకినోభవంతు సమస్త మంగళం భవతు 15 సం దీక్ష అన్న ప్రసాద కార్యక్రమంలో ముఖ్యంగా నా దాతలు దైవ సమానులు అని మొగుల్లపెల్లి ఉపేంధర్ గురుస్వామి పెర్కొన్నారు

# యూసీమస్ 8వ అబాకస్ కాంపిటేషన్ ల్లో తార్నాక యుసిమస్ అబాకస్ బ్రాంచ్ విద్యార్ధుల ప్రతిభ

**తెలంగాణ వీణ, హైదరాబాద్ డిసెంబర్ 1 ..**

.అబాకస్ విద్యతో విద్యార్థులు మ్యాథ్స్ సబ్జెక్టులో నైపుణ్యత సాధించడం తో పాటు వారికి నాలెడ్జ్ పెరుగుతుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. సికింద్రాబాద్ హర్యానా భవన్ లో తెలంగాణ వ్యాప్తంగా యూసీ మస్ ఎనిమిదవ అబాకస్ కాంపిటీషన్ లో తార్నాక యూసీ మస్ అబాకస్ బ్రాంచ్ కి చెందిన పదిమంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. వారికి తార్నాక అబాకస్ సెంటర్ ఇన్చార్జి శోభారాణి ఆధ్వర్యంలో తార్నాకలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, అతిథులు అబాకస్ యూసీ మాస్ తెలంగాణ స్టేట్ మాస్టర్ ఫ్రాన్సిస్ ప్రతినిధులు, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్, సుభాష్ తదితరులు హాజరై విజయం సాధించిన విద్యార్థులకు చాంపియన్స్ మెమెంటోస్, రన్నర్ అప్స్, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అబాకస్ అధ్యాపకురాలు శోభారాణి మాట్లాడుతూ చిన్న వయసు నుండి పిల్లల్లో మేధాశక్తిని సంప్రదించడానికి యూసీ మాస్ వారి అబాకస్ సెంటర్ తార్నాక (యూనివర్సల్ కాన్సెప్ట్ మెంటల్ ఆరిత్మెటిక్ సిస్టం) ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మలేషియా తో పాటు 82 దేశాల్లో ఫ్రాంచైజ్ నెట్వర్క్ తో కూడిన గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్లో 8వ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారని తెలిపారు. తార్నాక సెంటర్ అబాకస్ అకాడమీకి అత్యధికంగా ఛాంపియన్స్, రన్నర్స్, మెరిట్ అండ్ కన్సోలేషన్ బహుమతులు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలు నిర్వహించడంలో యూసీ మాస్ రాష్ట్ర ఇంచార్జ్ మెహర్ చైతన్య ఎంతో కృషి చేశారని కొనియాడారు.




# దుప్పట్లు పంపిణీ

**తెలంగాణవీణ ఆలేరు మండలం డిసెంబర్ 1**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని గిరిజన బాలుర వసతి గృహంలో మేము సైతం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సేవ సంస్థ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన పత్రికా ప్రకటనకు స్పందిస్తూ చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఇబ్బందిని గుర్తించి మేము సైతం స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుల సహకారంతో గిరిజన బాలుర వసతి గృహం ఆలేరులోని విద్యార్థులందరికీ దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు కుల నరసింహులు, ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్, కుమార్ కార్యవర్గ సభ్యులు దూసరి మురళి ,రాజేందర్ రెడ్డి, ఎర్రగొల్ల పాండు, ఉపేందర్ ,అంగిడి ఆంజనేయులు, క్రాంతి నాయక్, గాజుల వెంకటేష్, భీమగండ్ రమేష్ ,సంస్థ సభ్యులు తైతాలు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి..దేశ సేవ చేయాలి

### ముఫ్తి ఏతేమాదుల్ హాఖ్ పిలుపు

### నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్

**కరీంనగర్ తెలంగాణవీణ**

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశసేవ చేయాలని..విద్యార్థుల నైపుణ్యం ప్రదర్శించేందుకు సైన్స్ ఫెయిర్ లు వేదిక కావాలని జమియతుల్ ఉలేమా జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఏతేమాదుల్ హాఖ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ముకరం పురాలో గల నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ముఫ్తి ఏతేమాదుల్ హాఖ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ లాంటి వేదికలు ఎంతగానే తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విషయలను అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఏదో ఓ రంగంపై ఆసక్తి ఉంటుందని దాని గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారిలోని ప్రతిభను గుర్తించాలన్నారు. ప్రతి విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయలను ఆకళింపు చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ ఫసియోద్దీన్ నవాబ్ మాట్లాడుతూ'భవిష్యత్తులో సాధించబోయే విజయాలకు సజనాత్మకత అనేది తాళం చెవిలాంటిదని.. ప్రాథమిక దశలోనే విద్యార్థులలోని సజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని..' అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారని చెప్పారు. ఆ దిశగా సాగే



ప్రయత్నాల్లో భాగంగానే నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల్లో సృజనను వెలికితీసేందుకు ఏటా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోందన్నారు. సైన్స్లో వినూత్నమైన ప్రయోగాలతో విద్యార్థులూ తమలోని సజనాత్మకతను చాటుకుంటున్నారని వివరించారు. దాదాపు 300కు పైగా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో నవాబ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ మునువరుద్దీన్, డాక్టర్ బషీర్, హాఫీజ్ వసీముద్దీన్, హబీబుర్రహ్మాన్, అబ్దుల్ జమీల్, ఖాజా మంజూర్అలీ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత స్వతంత్ర సమ్మర యోధుడు షహీద్ టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు

### - ఏ కే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో

**రామచంద్రపురం : డిసెంబర్ 01, తెలంగాణవీణ :**

ఆదివారం రోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్లో షేరే హింద్ హాజరత్ టిప్పు సుల్తాన్ రహమతుల్లా అలై జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీటీసీ సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని, ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, రిహాన్ ఖాన్, షేక్ అబ్దుల్ గఫార్, మల్లేష్ యాదవ్, శివ కుమార్, డాక్టర్ ఎమ్మెస్ రావు, సయ్యద్ ఇర్ఫాన్, అబ్దుల్ సమీ, ఎండి అజీమ్, అబ్దుల్ సత్తార్, ఎండి జఫూర్ తదితరులు పాల్గొని టిప్పు సుల్తాన్ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది.



# పోటీ పరీక్షలు భవిష్యత్తులో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి

### - ఎంఈవో లింగాల కుమారస్వామి

**(తెలంగాణవీణ మొగుళ్ళపల్లి మండలం)**

రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎంఈవో నల్లాల కుమారస్వామి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోటీ పరీక్షల్లో విద్యార్థినీ, విద్యార్థులు చురుగ్గా పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. ఈ పోటీ పరీక్షలు భవిష్యత్తులో మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలనే దృక్పథాన్ని అలవర్చుకుని గెలుపునకు పునాదులు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి చదువుకున్న పాఠశాలకు, విద్య నేర్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన పట్టెం ధరణిధర్, ద్వితీయ స్థానం పొందిన బూర అశ్రుత, తృతీయ స్థానం పొందిన బొడ్డు సాయి కిరణ్ లకు బహుబతులను అందించి, వారిని అభినందించి, ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి వెంకన్న, డి చంద్రయ్య, శ్రావణి, ఎం ఆర్ సీ సిబ్బంది చంద్రమౌళి, వేణు, సదయ్య, శివకుమార్, అనిల్ కుమార్, వసంత, రాజయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సంక్షేమ బోర్డును కాపాడుకుందాం

### - జిల్లా అధ్యక్షుడు వేర్పుల. మల్లికార్జున్.

**తెలంగాణవీణ:పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**

సారపాక: తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కాపాడుకోవడానికి భవన నిర్మాణ కార్మికులు కదిలి రావాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వేల్పుల మల్లికార్జున్ కార్మికులను కోరారు ఆదివారం ఉదయం సారపాక కపర్తిభవన్లో వీరామల్ల శివ అధ్యక్షతన జరిగిన పట్టణ బవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు బడా బహుళ జాతి కార్పోరేట్ ఇన్సూరెన్స కంపెనీలకి టెండర్ ద్వారా ధారాధక్తం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మికులు పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని ఆయన కోరారు ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు వల్లపాక వెంకటేశ్వర్లు నాయకులు రసూల్ జమీల్ తులసి రమణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు





### మొగుళ్లపల్లి మండల కేంద్రానికి అంబులెన్స్ వచ్చేనా..?

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**(తెలంగాణవీణ మొగలపల్లి మండలం)**

ఈ నెల రెండు తారీఖున రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్సులు 213 కొత్తగా రిలీజ్ కాబోతున్నాయి సీఎం గారి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నారు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ వచ్చేనా అని అనుమానంగా ఉంది వెనుకబడిన మండలానికి కేంద్రానికి తప్పకుండా నిరుపేదలకు సౌకర్యంగా 108 అంబులెన్సు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డిమాండ్ చేస్తా ఉన్నాం నిరుపేదలు ప్రభుత్వ దావకానకు పోవాలంటే చాలా ఇబ్బంది పడతా ఉన్నారు మొగుళ్ళపల్లి నుండి చిట్యాల కు రావాలన్న అక్కడనుండి భూపాలపల్లికి వంద పడకల ఆసుపత్రికి పోవాలన్న నిరుపేద ప్రజలు ప్రైవేట్ వెహికల్స్ మీద ఆధారపడి పరిస్థితి ఉన్నది. డబ్బులు లేక వైద్యం సరిగా అందగా నిరుపేదల అల్లాడిపోతున్నారు తక్షణమే రేపు మన జిల్లాకు మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు



# ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### - సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల సొంత నిధులు.

**అమీన్పూర్ : డిసెంబర్ 01, తెలంగాణవీణ :**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సాయి యాక్సిస్ హోమ్స్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు పట్టణాలుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అమీన్పూర్ మండల పరిధిలోని గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం మూలంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడంతో పాటు అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ 10 లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# క్వింటాకు 500 బోనస్‌తో రైతుల కళ్ళల్లో వెల్లివిరిసిన ఆనందం.

## వ్యవసాయమంటే దండగ కాదు..

## పండుగ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్‌దే

**తెలంగాణవీణ నియోజకవర్గ ఇన్చార్జ్**



11 నెలల్లో రైతుల సంక్షేమానికి 54,280 కోట్లు ఖర్చు చేసి,ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి, రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ అన్నారు. ఏకకాలంలో 22.5 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని, 2 లక్షలకు పై బడి ఉండి రుణమాఫీ అందని రైతులకు కూడా మిగిలిన 13 వేల కొట్లరూపాయలు త్వరలో మాఫీ అవ్వనుంది. చిన్న చిన్న సాంకేతిక లోపాలతో మాఫీ ఆగిన రైతులకు సుమారు 2800 కోట్లు రైతు పండగ సంధర్భంగా విడుదల చేయటం రేవంత్ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం.

రైతుల ఆదాయం పెంచే దిశలో ప్రజాప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. సాంకేతికత తో కూడిన వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు యాంత్రిక భాగస్వామ్యాన్ని పెంచే దిశలో సబ్సిడీ పై వరి నాటు వేసే మిషన్లు, ట్రాక్టర్లు లాంటి యంత్రాలు అందుబాటులోకి తేవడం, మందుల పిచికారీ కి డ్రోన్లను అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో రేవంత్ సర్కార్ ఉన్నది. ఈ వానకాలం సీజన్‌లో సుమారు 67 లక్షల ఎకరాల్లో, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించిందన్నారు.పండిన ప్రతి గింజనూ కొనే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నది.రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణకు 8 వేల కేంద్రాలను ప్రారంభించటం జరిగింది.ఇప్పటివరకు నాలుగున్నర లక్షల మంది రైతుల నుంచి సుమారు 26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాల్లో 5 వేల కోట్ల రూపాయలు జమ చేయటం జరిగింది వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం రైతులను బెదిరించింది :వరి వేస్తే ఉరి కాదు.. సిరి అని ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. అన్న మాట ప్రకారం సన్న వడ్లు పండించిన రైతులకు, క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి హామీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.

వరి మాత్రమే కాదు, కంది, శనగ, జొన్న, సోయాబీన్ వంటి పంటలకు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

# మన వంటగది.. మన బాధ్యత..

**ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీల వంటల పోటీలు**

**గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కోసం పోటీలు**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

**కరీంనగర్ తెలంగాణవీణ**

**డిసెంబర్ 1 :-**

మన వంటగది.. మన బాధ్యత..

నినాదంతో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్ పి జి) వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రంగ ఆయిల్ కంపనీలు ఐఓసియల్, హెచ్పీసీయల్,బిపిసియల్ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో వంటల పోటీలకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా కరీంనగర్ గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఆదివారం వంటల పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వంట చేసే సమయంలో గ్యాస్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత,అనే అంశాలను న్యాయనిర్ణేతలు పరిశీలించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఐఓసియల్ కరీంనగర్ విక్రయ అధికారి మిట్ట మహేశ్ మాట్లాడుతూ యల్పీజి వాడకంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా వుండలన్నదే ప్రభుత్వ నినాదమని, అందుకే మన వంటగది మన భాద్యత అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఈ వంటలపోటీలను వివిధ ఆయిల్ కంపనీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.వంటగది భద్రత కొరకు ఐదు సూత్రాలు పాటించాలని, అందులో సిలిండర్ తీసుకునేటప్పుడు ప్రీ డెలివరీ చెక్,స్టౌ ప్లాట్ఫాంపై వుంచడం,వంటపని తరతవా రెగ్యులేటర్ ఆఫ్ చేయడం, లీకేజి జరిగినప్పుడు 1906 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయడం, ఎల్లప్పుడూ సురక్ష రబ్బరు ట్యూబ్ వాడడం ముఖ్యాంశాలుగా గుర్తించాలని కోరారు.

సీనియర్ యల్పీజి డీలర్ హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ యల్పీజి పట్ల కస్టమర్లకు అవగాహన కల్పించేందుకు గత ఏప్రిల్ నుండి బియస్సి ప్రాథమిక భద్రతా తనిఖీల పేర డెలివరీ సిబ్బంది ఎనిమిది అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా ఇంటింటికి తిరిగి భద్రతా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు.

కస్టమర్లు విధిగా సురక్ష రబ్బరు ట్యూబు మార్చుకోవాలని దాని కాలపరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందన్నారు. 190 రూపాయల విలువచేసే సురక్ష రబ్బర్ ట్యూబు 150 రూపాయలకే వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రశాంత్ ఎంటర్ప్రైజ్ భాగస్వామ్యంలో ప్రభుత్వ రంగ ఆయిల్ కంపనీల పిలుపు మేరకు నిర్వహించిన మన వంటగది మన బాధ్యత కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలకు అభినందనలు తెలిపారు. తెలంగాణ యల్పీజి డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హరిక్రిష్ణ మాట్లాడుతూ గ్యాస్ ప్రమాదాలు జరగకుండా కస్టమర్లకు అవగాహన కల్పించే చొరవ డెలివరీ సిబ్బంది తీసుకోవాలని, సిలిండర్ల జారీచేసేప్పుడు ప్రాథమిక డెలివరీ చెక్ నిర్వహించాలని కోరారు.స్థానిక ప్రశాంత్





ఇండేన్ డీలర్ బొమ్మ రాధక్రిష్ణ కార్యక్రమ ప్రాధాన్యత వివరించారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణి హరికిషన్ నేదునూరి,మునిపల్లి ఫణిత,చైతన్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి గ్యాస్ వాడకంలో నియమాలను పాటించిన వారిలో ముగ్గురిని బహుమతులకు ఎంపిక చేశారు.పుష్కరిణి,రమాదేవి,సునీత ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు.పోటీలలో పాల్గొన్న మహిళలకు గ్యాస్ స్టౌలనం ప్రశాంత్ గ్యాస్ ప్రోత్సాహకంగా అందించింది.సీనియర్ డీలర్లు దీన్ దయల్,రాజిరెడ్డి,అంజయ్య,జగన్‌రాము, మల్లేశం,సర్ధార్ సింగ్ రాజు,సమ్మక్క,సీనియర్ కస్టమర్ రమేశ్, స్టాఫ్‌పవన్,దేవేందర్,సాయి,మనోజ్ ప్రభు, శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక భద్రతా తనిఖీలు ఎక్కువగా నిర్వహించిన డెలివరీ సిబ్బందికి మెమొంటోలు అందచేశారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఏనుగుల వెంకటరెడ్డి

**తెలంగాణవీణ:పినపాక నియోజకవర్గ ఇంచార్జ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి,కోడెబోయిన రవి విచ్చేశారు.జిల్లా బీజేపీ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రతీ చేతివృత్తి కార్మికులు వినియోగించుకొని లబ్ది పొందాలని అలాగే ఇప్పటివరకు మండలంలోసుమారు 400 వందలమంది చెతివృత్తి దారులకు అవగాహన కల్పించి లబ్దిపొందించమని అలాగే మండలంలో అందరూ ఈ పదకమే కాకుండా కేంద్రప్రభుత్వం అందిస్తున్న అన్నిపదకాలను వినియోగించుకొని ప్రజలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని కేంద్రప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ మండల అధ్యక్షులు కడారి కృష్ణ, సెక్రటరీ ఆకుల రఘు,కోశాధికారి తామరపల్లి పాండు,జిల్లా కార్యదర్శి కడారీ బాబ్జీ,హనుమంతు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా పోలీస్ స్టేషన్ ల ముచ్చట దేవుడెరుగు గాని ముందు ప్రజల్లో అవగాహన కల్పించండి

**హైడ్రా ను స్వాగతిస్తాం... పోలీస్ స్టేషన్ల సంఖ్య పెంచి...లా అండ్ ఆర్డర్ ను పటిష్టపరచండి**

**గత 50 సంవత్సరాలకు పైగా ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ పాలకులే కదా**

**మీ అధికారులు, మీ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన పర్మిషన్లతోనే కదా ఆక్రమణలు జరిగింది**

**గత ప్రభుత్వ పాలనను కాదని మిమ్మల్ని ఎన్నుకున్నది కేవలం ఇండ్లు కూల్చడానికేనా**

**తప్పుడు పర్మిషన్లు ఇప్పించిన ప్రజా ప్రతినిధులు, ఇచ్చిన అధికారులపై చర్యలు లేకుండా అమాయకపు ప్రజలపై మీ దౌర్జన్యమా**


**లోలోపల జీవోలు సృష్టించుకుని ప్రజలపై రుద్దడం ఎంతవరకు సమంజసం**

**భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్**

**తెలంగాణవీణ, షాద్ నగర్,**

**డిసెంబర్ 2:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రాను స్వాగతిస్తాం కానీ హైడ్రా కమీషనర్ రంగనాథ్ చెప్పినట్టుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నగరానికి హైడ్రాను విస్తరించే ముందు లా అండ్ ఆర్డర్ శాంతిభద్రతలను చేపట్టే పోలీస్ స్టేషన్లను పెంచాలి. కొత్త మున్సిపాలిటీలు కొత్త మండలాలు ఏర్పడిన తర్వాత ఇప్పటికీ సరైన పోలీస్ సిబ్బంది లేక ల్యాండ్ ఆర్డర్ వ్యవస్థ సరిగ్గా పనిచేయని పరిస్థితి. గత 50 సంవత్సరాలకు పైగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరియు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాన్ని పాలించింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఇచ్చిన పర్మిషన్లతోనే కదా చెరువులు, నాళాలు కబ్జాకు గురైంది మరి రేవంత్ రెడ్డి వచ్చి సంవత్సరకాలం పూర్తవకముందే యుద్ధ ప్రాతిపదికన హైడ్రాలాంటి భూతాన్ని ప్రజలపైకి ఒకసారిగా వదిలి తాము నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రి కూల్చివేయడం ఎంతవరకు సమంజసం. గత పది సంవత్సరాల కాలం పాటు అధికారం నడిపించిన బీఆర్ఎస్ ను ప్రజలు పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది ఇండ్లను కూల్చడానికేనా అని సామాన్య ప్రజలు సైతం ఇవాళ ప్రశ్నిస్తున్నారు. ఆనాడు తప్పుడు పర్మిషన్లు ఇచ్చిన అధికారులకు తెలవదా ఇవన్నీ కూడా అనధికారికంగా చేశామని అప్పుడిచ్చిన తప్పుడు పర్మిషన్లకు ఇప్పుడు కూల్చివేతలు ఎంతవరకు సమంజసం, వీలైతే ఒక కమిషన్ వేసి అప్పటి అధికారుల జాబితా మరియు ప్రజాప్రతినిధుల జాబితా తీసి వాళ్లందరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది పోయి అమాయకులైన సామాన్య ప్రజలపై మీ దాదాగిరి చేస్తున్నారు. కొంత మంది వ్యాపారస్తులు, ప్రభుత్వాధికారులు కలిసి చేసిన తప్పుకు వేల మంది ప్రజల ఇండ్ల స్థలాలను కూల్చివేసి వారిని రోడ్డుపై పడేయడం






ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నిస్తున్నాం. హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ముందు ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర అధికారులు తాము నిర్మించుకుంటున్న భవనాలను ఆదర్శవంతంగా పక్క ప్రభుత్వ అనుమతులతో, ప్రభుత్వ నియమాలను పాటిస్తూ ఇతరులకు చెప్పండి. ప్రతి నగరంలో హైడ్రా పోలీస్ స్టేషన్లు పెడతామని చెబుతున్న కమిషనర్ రంగనాథ్ గారు ముందు హైదరాబాద్ జిహెచ్ఎంసి లో నివసిస్తున్న ప్రజలకు మరియు ఇతర మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సిందిగా గత ప్రభుత్వంలో ఒక వ్యక్తి తన కుటుంబం నివసించడానికి ఇల్లు కట్టుకోవడానికి ఒక మున్సిపాలిటీకి, జిహెచ్ఎంసి కు వెళ్లి ఆఫ్లైన్లో పర్మిషన్ తెచ్చుకునే వ్యవస్థ ఉండేది కానీ 2020 సంవత్సరం నుండి టీఎస్ బి పాస్, సింగల్ విండో, మరియు హెచ్ఎండిఏ పరిధిలో ఆన్లైన్ ద్వారా ఇండ్లకు సంబంధించిన పర్మిషన్లు గాని అపార్ట్మెంట్లకు పరిమిషన్ ఇస్తున్న ప్రభుత్వం ప్రభుత్వం కాలానుగుణంగా చేయబోయే మార్పులకు కాను ముందస్తుగా అవగాహన సదస్సులు, వాహనాల ద్వారా అనౌన్స్మెంట్లను పెట్టి వారికి ఒక పద్ధతి ప్రకారం అర్థమైన విధంగా చెప్పకుండా ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు మీలో మీరే కూర్చొని చట్టాలను రూపొందించి జీవోలను విడుదల చేసి అమాయకులైన ప్రజల మీద రుద్దడం ఎంతవరకు సమంజసం అని బిజెపి యువ నాయకులు మఠం ఋషికేష్ ప్రశ్నిస్తున్నారు.

# దివ్యను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని ఉద్యోగ విభాగాల్లో ముందుండాలి.

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్.**

**దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో సన్మానం.**

**తొర్రూరు 01 డిసెంబర్ (తెలంగాణవీణ):**

ప్రతి యువతి లింగాల దివ్య ను ఆదర్శంగా తీసుకొని అన్ని ఉద్యోగ విభాగాల్లో ముందుండేలా కృషిచేసి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ ఆకాంక్షించారు. ఆదివారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో లింగాల దివ్య, తల్లిదండ్రులు శంకర్, రేణుక, దంపతులకు జన్మించిన దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు కలిసి వారి స్వగృహంలో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ డిఆర్ఎస్ కాలేజీ పత్తేపురంలో డీఈడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా 2023 ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించి.. 2024 ఫిబ్రవరిలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అవడంతో పాటు ట్రైనింగ్ కూడా కంప్లీట్ చేసుకుని ఉద్యోగాలలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కూతురు పుట్టిన ప్రతి తల్లిదండ్రులు శంకర్ రేణుక లాగా కూతురు పుట్టింది కదా అని అదే పడకుండా తమ కూతురుకు ధైర్యాన్ని నింపుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రతి తల్లి తండ్రి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వర్ రావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, జాయింట్ సెక్రెటరీ మడిపిద్ధి సంధ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల రూపకల్పనలో అధికారులు పాలకవర్గం అవినీతి

**షాద్ నగర్ మున్సిపల్ నిధుల కేటాయింపులపై విచారణ జరపండి**

**బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్**

**అడ్డగోలు నిధుల కేటాయింపు పై విజిలెన్స్ శాఖ స్పందించాలి**

**పన్నుల వసూళ్లలో కూడా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు**

**చిన్న పనికి కూడా పెద్ద బిల్లులు పెట్టిన దాఖలాలపై విచారణ జరగాలి**

**తెలంగాణవీణ, షాద్ నగర్,**

**డిసెంబర్ 2:**

షాద్ నగర్ మున్సిపల్ నిధుల కేటాయింపులపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపించాలని, ప్రజల వద్ద వివిధ పన్నుల ద్వారా వసూలు చేసిన అనేక రకాల డబ్బులను నిధుల రూపంలో ఉంటే వాటి ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు తమ హెూదాల కోసం అలంకరణలు, హంగులు, ఆర్భాటాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుండడం దారుణమని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ప్రముఖ న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. షాద్ నగర్ మున్సిపాలిటీకి సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇతర మౌలిక సదుపాయాల రూపకల్పనలో అధికారులు పాలకవర్గం అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విమర్శలు వస్తున్నాయని దీనిపై విజిలెన్స్ అధికారులు ఇంకా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి మొత్తం నిధుల కేటాయింపు పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పట్టణంలో భారీ జాతీయ జెండా ఏర్పాటు అంశంలో 35 లక్షల రూపాయలు ఎజెండాగా పెట్టి ఏకపక్షంగా కొందరు తీర్మానం చేసుకుంటున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని అనేక కాలనీల్లో పట్టణంలో మౌలిక సదుపాయాలు లేక అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, సిసి రోడ్డు ఇంకా ఎన్నో సమస్యలు నెలకొని ఉంటే కేవలం ఒక జాతీయ జెండా పేరు పై ఇలా 35 లక్షల రూపాయలు ఖర్చు పెడుతుంటే పరిస్థితి ఏం కావాలని ప్రశ్నించారు. ప్రజల నుండి పన్నుల రూపంలో ఎన్నో కోట్ల రూపాయలు



మున్సిపాలిటీకి సమకూరుతుంటే అధికారులు పాలకవర్గాలు కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతున్నారని జవాబుదారీతనం లేకుండా అందిన కాడికి దోచుకుంటున్నారని దొడ్డి శ్రీనివాస్ విమర్శించారు.

